


నేటి దినపత్రిక
# సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబూబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ





మంగళవారం | 23 | జనవరి | 2024 | పేజీలు : 8




# దేశమంతటా 'రామజ్యోతి'

- అయోధ్యలో కొలువుదీరిన బాల రాముడు
- రామనామ స్మరణతో మారుమోగిన ఆలయాలు, గ్రామాలు
- మహత్తర ఘట్టాన్ని ప్రత్యేకంగా వీక్షించిన ఉమ్మడి జిల్లా వాసులు
- ఉమ్మడి వ్యాప్తంగా శోభయాత్రలు అన్నదాన , ఆధ్యాత్మిక కార్యక్రమాలు

యావత్ భారతదేశం దృష్టంతా అయోధ్య వైపే ఉన్నది. రామ మందిరం ప్రారంభోత్సవంతో పాటు రామ్లల్లా విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ కనుల పండువలా సాగింది. దాదాపు 500 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఆలయం రూపుదిద్దుకొని బాల రాముడు భక్తులకు సాక్షాత్కరించాడు. ఎన్నో శతాబ్దాల భారతీయుల కల సాకారమైంది. ఈ క్రమంలో భారతంలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ నేపథ్యంలో చాలా మంది రాముడి జన్మస్థలమైన అయోధ్యకు వెళ్లాలని భావిస్తుంటారు. అయితే, కేవలం అయోధ్యలో రామ మందిరమే కాకుండా ఇంకా ఎన్నో ప్రసిద్ధి ఆలయాలు, ప్రదేశాలు సైతం ఉన్నాయి.

హనుమకొండ సూర్య ప్రతినిధి, జనవరి 22, మేజర్ న్యూస్...

ప్రజావాణిలో దరఖాస్తులను

## వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్




5లో


# ప్రజల సమస్యలను శీఘ్రగతిన పరిష్కరించాలి

- రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ
- అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యం
- ప్రజావాణిలో ప్రజల నుండి స్వయంగా దరఖాస్తుల స్వీకరించిన మంత్రి కొండా సురేఖ
- ప్రజా పాలన దరాకాస్తులు విజయవంత స్వీకరణపై అధికారులను అభినందించిన మంత్రి కొండా సురేఖ

వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య): ప్రజల సమస్యలను శీఘ్రగతిన పరిష్కరించాలని రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మంత్రి స్వయంగా పాల్గొని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్ రిజవాన్ బాషా,


మిగతా 2లో..






# రామ మందిర నిర్మాణం చారిత్రక ఘట్టం

**పరకాల మున్సిపల్ 21వ వార్డు కౌన్సిలర్ ఆర్పి జ యంత్లాల్**

**స్వీట్లు, కాకర పుల్లలు ఇంటింటికి పంపిణీ చేసిన కౌన్సిలర్**



పరకాల, జనవరి 22, సూర్య న్యూస్: ఐదు వందల ఏళ్ల కల సాకారమైన వేళ యావత్ దేశం ఒకేసారి పండుగ చేసుకున్న తరుణం ఇదని, అయోధ్యలో రామ మందిర నిర్మాణం, బాల రాముడి విగ్రహా ప్రాణ ప్రతిష్ట ఓ చారిత్రక ఘట్టమని పరకాల మున్సిపల్ 21వ వార్డు కౌన్సిలర్, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్ లాల్ అన్నారు. సోమవారం బాల రాముడి విగ్రహా ప్రతిష్టా కార్యక్రమాన్ని పురస్కరించుకొని 21వ వార్డుతో పాటు పరకాల పట్టణంలో ఆర్పి జయంత్ లాల్ ఇంటింటికి స్వీట్లు, కాకరపుల్లలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్పి జయంత్ లాల్ మాట్లాడారు. కార్యక్రమంలో వినిశెట్టి రాజేష్, ఆర్పి మహేందర్, జిల్లెల రాజ్ కుమార్, పున్నం అశోక్, ఆర్ పి సూర్య, సాయి, నర్సింగరావు,జగదీష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దక్షణ ముఖ అంజనేయస్వామి దేవాలయం

### శ్రీ రామ రక్షాస్తోత్రం పారాయణం



పరకాల, జనవరి 22, సూర్య న్యూస్: అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి సంఘీభావంగా సోమవారం పరకాల పట్టణంలోని శ్రీ దక్షణ ముఖ అంజ నేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పరాశరం కిరణ్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ సీతారా ముల స్వాముల వారికి అభిషేకం, శ్రీరామ అష్టోత్తరం పూజలు నిర్వహించారు. అనంత రం 11 సార్లు శ్రీ రామ రక్షాస్తోత్రం పారాయణం , హనుమాన్ చాలీసా పారా యణం చేశారు. భజన కార్యక్ర మం నిర్వహిం చారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు సుమన్ స్వామి, సిద్దు స్వామి, భజన మండలి గ్రూప్ రాజేశ్వర్ రావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను శీఘ్రగతిన పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి..

అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖేడే లతో కలసి ప్రజల నుండి వివిధ సమస్యలపై 55 వినతులు స్వీకరించి త్వరగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికాలను సూచించారు.అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీకరించిన దరకాస్తులతో పాటు హైద్రాబాద్ ప్రజా భవన్ లో వరంగల్ జిల్లాకు సంబంధించిన రెండు విడతల్లో వచ్చిన దరకాస్తులను వేగవంతంగా. పరిష్కరించాలని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తులపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నదని ప్రజలు అందించిన దరఖాస్తులపై ఇప్పటికే ప్రభుత్వ అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి అర్హులైన వారికి పథకాలు అమలు చేసేలా చూస్తామని అన్నారు.ఒక సమస్యపై దరఖాస్తుదారుడు పలుమార్లు ప్రజావాణికి రాకుండా పరిష్కారం అయిపోవాలని,రెవెన్యూ భూ సంబంధిత సమస్యలలో న్యాయబద్ధంగా పరిష్కరించాలన్నారు.అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఆరు గ్యారెంటీల ప్రజాపాలన దరకాస్తుల స్వీకరణలో ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధితో పనిచేశారని అభినందించారు. ఇదే స్ఫూర్తితో ప్రభుత్వ





ఆదేశాల మేరకు స్వీకరించిన దరకాస్తులలో క్షేత్ర స్థాయిలో అర్హులైన లబ్ధిదారులను నిష్పక్షపాతంగా సర్వే చేయాలన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రోడ్లు, డ్రైనేజీలు పరిశుభ్రత పాటిస్తున్నాయని, దీన్ని కొనసాగించాలన్నారు. ప్రభుత్వ పథకాలు అమలులో అధికారులు అవినీతి రహిత సేవలు అంకితభావంతో అందించాలని, పనితీరు సరిగా లేని అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు అందించిన దరఖాస్తులను ఆన్లైన్లో సాఫ్ట్వేర్ లో పొందుపరచి తద్వారా ప్రజలకు సమాచారం అందే విధంగా చూస్తామని, సకాలంలో పరిష్కారం అయ్యే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.హైద్రాబాద్ ప్రజా భవన్ లో వరంగల్ జిల్లాకు చెందిన రెండు విడతల్లో వచ్చిన 266 దరకాస్తులను సంబంధిత అధికారులకు పంపుతూ ఆర్డీవో ను నోడల్ అధికారి నేతృత్వంలో వేగవంతంగా పరిష్కరించుటకు చర్యలు తీసుకొంటున్నామని అన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డి ఆర్ డి ఏ పి డి సంపత్ రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మున్సిపల్ కార్యాలంలో ప్రారంభమైన పుర సేవలు

పరకాల, జనవరి 22, సూర్య న్యూస్: పరకాల పట్టణంలోని నూతన మున్సిపల్ కార్యాల యంలో సోమవారం నుండి పుర సేవలు ప్రారంభమైనాయని పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ తెలిపారు. నూతన మున్సిపల్





కార్యాలయంలో పుర సేవలను ప్రారం భించిన అనంతరం మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కమిషనర్ శేషాంజనేయస్వామి, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్రెడ్డి కౌన్సిలర్లు , మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగ రంగ వైభవంగా బాల రాముని సంఘీభావ వేడుకలు

**ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా ప్రదర్శన... అన్నదాన కార్యక్రమాలు**

పరకాల, జనవరి 22, సూర్య న్యూస్ : రామ నామస్మరణతో పరకాల మారు మోగింది. అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా పరకాల పట్టణంలో పలు కాలనీలతో పాటు గ్రామాలలో శోభాయమానంగా దేవాలయంలో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ రామ జన్మభూమి తీర్థ యాత్ర ఆధ్వర్యంలో పరకాలలో అన్ని దేవాలయాలో , కాలనీలలో ఎల్ఈడిలు స్క్రీన్లు ఏర్పాటు చేసి అయోధ్య ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ప్రత్యేక ప్రసారం చేశారు. పరకాల పట్టణ ప్రజలకు మి ఠాయి లు, బాణా సంచాలు పంపిణీ చేశారు. శోభాయాత్రలో సీత, రాముడు , హనుమంతుడు వేషదారణతో చిడతల రామాయణం, భజన బృందాలతో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రామ జన్మభూమి తీర్థయాత్ర సంయోజక్ కొడకండ్ల శ్రీకాంత్ మాట్లాడారు. కార్యక్రమంలో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.



# పిల్లలపై కుక్కల దాడి ఘటన కలచివేసింది

### రాష్ట్రదేవాదాయ,అటవీ,పర్యావరణ శాఖ మాత్యులుకొండా సురేఖ

### ఆసుపత్రిలో చిన్నారిని పరామర్శించిన మంత్రి వర్యులు

### కుక్కల, కోతుల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ

వరంగల్ జిల్లా ప్రతినిధిజనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య): పిల్లల పై కుక్కల దాడి ఘటన తనను కలచివేసింది రాష్ట్ర దేవాదాయ, అటవీ,పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ అవేదన వ్యక్తం చేశారు.నగర పరిధి 21 వ డివిజన్ ఎల్ బి నగర్ లో ఆదివారం జరిగిన కుక్కల దాడి లో గాయపడి గార్డియన్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న చిన్నారిని మంత్రి పరామర్శించి ధైర్యం చెప్పి ప్రభుత్వ పరంగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భం మంత్రి వర్యులు మాట్లాడుతూ ఆడుకునే పిల్లలపై కుక్కలు దాడి చేశాయని, ఇదే క్రమం లో తప్పించుకునే క్రమం లో బాబు పరుగెత్తి ఇంటి గద్దెపై పడడం వల్ల తీవ్ర గాయాలయ్యాలని, చేతుల పై కుక్క గాట్లు ఉన్నాయని, పిల్లలకు అంటి రెబిస్ ఇంజక్షన్ లు ఇవ్వటం జరిగిందని, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం నుండి ఎన్ ఓ సి అందజేసి ప్రభుత్వ పరం గా చికిత్స అందజేసి ఆదుకుంటామని అన్నారు.బల్దియా నుండి ప్రతి రోజు 30 కుక్కలను పట్టుకొని 20 కుక్కలకు శస్త్ర చికిత్సలు నిర్వహించి 2-3 రోజులు పర్యవేక్షణలో ఉంచడం జరుగుతుందని, కుక్కలకు శస్త్ర చికిత్సలు చేసే క్రమంలో పిల్లలు కనకుండా ఆపరేషన్ లు నిర్వహించి సంతానోత్పత్తి నీ కట్టడి చేయడం జరుగుతుందని, కుక్కలు ప్రత్యేక వేసవి సీజన్ లో ఉద్రేకంగా ఉంటాయని(సంతానోత్పత్తి సమయం లో) ఇలాంటి తరుణం లో జాగ్రత్తగా ఉండాలని, పిల్లలను కుక్కలు సంచరించే ప్రాంతం లోకి పంపకుండా ఉండడం మంచిదని అన్నారు. గతం లో మాదిరి గా కుక్కలకు విషాహారం ఇచ్చి చంపడానికి వీలులేదని, పెటా, బ్లూ క్రాస్ వంటి స్వచ్ఛంద సంస్థలు మూగా జీవాల సంరక్షణకు పనిచేస్తున్నాయని తెలిపారు. కుక్క లకు ముందస్తు గా రాబీస్ ఇంజక్షన్లు ఇచ్చి కరిచినా, గాయం కలిగిన ప్రమాదం కలుగకుండా చేయడం జరుగుతుందని, ఎప్పటి కప్పుడు జీ డబ్ల్యు ఎం సి అధికారులు అప్రమత్తం గా ఉంటూ ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నారని,ఘటన అత్యంత బాధాకరం అని, కుక్కలు,కోతుల నియంత్రణకు తగు ప్రణాళికలు సిద్ధం చేస్తామని,కుక్కలు ఉద్రేకం గా ఉండే



సీజన్ లో ప్రజలు కుడా అప్రమత్తం గా ఉండాలని ఈ సందర్భం గా మంత్రి సూచించారు.ఇట్టి కార్యక్రమం లో బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా,సి ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రజలకు ప్రభుత్వానికి వారధులు వార్తాపత్రికలు



### ఎస్సారెస్పీ మాజీ చైర్మన్ ఆకుల రవీందర్

టేకుమట్ల జనవరి 22 మేజర్ న్యూస్ సూర్య : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా వార్తాపత్రికలు పనిచేస్తున్నాయని ఎస్సారెస్పీ మాజీ చైర్మన్ ఆకుల రవీందర్ సోమవారం అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో మాజీ ఎస్సారెస్పీ చైర్మన్ ఆకుల రవీందర్, వార్తాపత్రిక 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ.చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వార్త పత్రిక వేలుబడి 26 సంవత్సరాల గడిచి పోయింది.వార్త పత్రిక నీతికి నిజాయితీకి కట్టుబడి ప్రజాపక్షం వహిస్తూ ఎప్ప టికప్పుడు సమస్యలపై పోరాడుతూ ఎలాంటి సమాచారాన్ని అయినా మనకు అందిస్తుంది.సరియైన వార్తలు రాస్తూ అన్యాయాన్ని,అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చే పత్రిక వార్త పత్రిక అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ ఎస్ఐ ఇంతియాజ్ ,కానిస్టేబుల్ హోంగార్డ్ మొగిలి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రేణిగుంట్ల సంపత్ మాదిగ, కాంగ్రెస్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శిలు వైనాల రవీందర్,తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మం.ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య,పొన్నం సాంబయ్య, కోశాధికారి శాస్త్రాల కిరణ్, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పోల్సాని దేవేందర్రావు,బీసీ సెల్ మండల అధ్యక్షులు తోడేటి కుమార్,మాజీ సర్పంచ్ గోపగాని మొండయ్య బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొల్లికొండ రాజయ్య,ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు మాడుగుల వీరయ్య, బండ రాఘోత్తం, ఆరేపల్లి తిరుపతి మండల నాయకులు గోనె శ్రీనివాస్, డేగర మల్లేష్,నారాయణ రావు, కొండేటి పోశాలు, సతీష్ రావు, కండల నరేష్,అనవేణి మొగిలి తదితరులు పాల్గొన్నారు

## ఎంపీటీసీకి భారాస నేతల పరామర్శ



సీరోల్ జనవరి 22: మేజర్ న్యూస్ (సూర్య): సీరోల్ ఎంపీటీసీ తేజావత్.భోజ్యా నాయక్ కు ఇటీవల కిడ్నీ ఆపరేషన్ జరిగింది.డిశ్చార్జి అయి ఇంటికిరాగ వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి.పిచ్చిరెడ్డి, యూత్ రాష్ట్రనాయకులు గుగులోతు రవినాయక్, సీనియర్ నాయకులు బండి.యతిరాజు, తోట రమేష్,సముద్రాల శ్రీనివాస్, తగరంవెంకన్న, మక్కల.వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీకాంతం జ్ఞాపకార్థం అన్నదానం

కేసముద్రం, జనవరి 22, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో నడుస్తున్న హంగర్ రిలీఫ్ కార్యక్ర మంలో భాగం గా 22వ,రోజైన



సోమవారం దాత ఓలం సత్యనారా యణ వారి సతీ మణి కీర్తిశేషులు ఓలం లక్ష్మీకాంతం జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఓలం సత్యనారాయణ మాట్లాడు తూ.. పేదవాడికి ఆకలి తీర్చే కార్యక్రమం కేసముద్రం లయన్స్ క్లబ్ చేస్తున్న కార్యక్రమాలు చాలా బాగున్నాయని అన్నారు. ఇలా 30 రోజులు చేయడం అనేది చాలా గొప్ప విషయమని అభినందించారు ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ బెజ్జం ప్రేమ్ కుమార్, వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కటకం చంద్రశేఖర్,ఫాస్ట్ జెడ్ సి ఎర్నం శ్రీరాములు, ఫాస్ట్ ట్రెజరర్ చింత కరుణాకర్, ఫాస్ట్ ట్రెజరర్ సత్యనారాయణ, కొడకండ్ల ప్రభాకర్, లయన్ మడిపెద్ది వెంకటేష్, తొనుపునూరి వెంకటరమణ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం పాలకమండలి ప్రమాణ స్వీకారం



నల్లబెల్లి మేజర్ న్యూస్ సూర్య: నల్లబెల్లి మండల కేంద్రంలో పురం బద్రీనాథ్ అధ్యక్షన తనగా నూతనంగా ఇటీవల ఎన్నుకోబడిన ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు నీలా వెంకటేశ్వర్లు . ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగభూషణ్ . కోశాధికారి మురికి మనోహర్ రావు . పట్టణ సంఘం అధ్యక్షుడు మురికి రవీందర్ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు రామిని సంతోష్ . ప్రచార కార్యదర్శి రామిని నాగరాజు గార్ల తో పాటు మిగతా అనుబంధ సంఘాల. మహిళా సంఘాల కార్యవర్గాన్ని. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గందే.శ్రీనివాస్ గుప్తా. జిల్లా సభ్యులు ఎన్నికల అబ్జర్వర్లు. గంగిశెట్టి జీవన్ రావు. నీల శ్రీధర్ రావు. తదితరులు పాల్గొని. నూతన కమిటీని ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు పట్టణం అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా. వైస్ ఎంపీపీ శ్రీలత శ్రీనివాస్ గుప్తా. చంద్రశేఖర్. తాటిపల్లి రవీందర్. తోపాటు ఆర్యవైశ్య మండల సభ్యులు నూతన అధ్యక్షుడు నీల వెంకటేశ్వర్లు గారి కుటుంబ సభ్యులు స్థానిక ఆర్యవైశ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ సహకార పరపతి సంఘం ఎన్నిక

### అధ్యక్షులు తాళ్ల చంద్రయ్య

### ప్రధాన కార్యదర్శి కందకట్ల కుమారస్వామి



ఆత్మకూరు జనవరి 22, (సూర్య న్యూస్): ఆత్మకూరు మండల కేంద్రంలో ఉద్యోగుల సహకార పరపతి సంఘం ఎన్నికలు సోమవారం మండల కేంద్రంలోని జి ఎస్ ఆర్ గార్డెన్లో వాడి వేడిగా జరిగాయి. అధ్యక్షుడిగా తాళ్ల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా కందకట్ల కుమారస్వామి, ఉపాధ్యక్షులు గుర్రం ప్రభాకర్, కోశాధి కారిగా మండ ఆనందం, ఆడిటర్ గా జున్నుతుల ఆదిరెడ్డి ఎన్ని కైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన చంద్రయ్య కుమారస్వామిలు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినం దుకు సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘం సంక్షేమ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. సంఘ అభివృద్ధితోపాటు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని సామాజిక సేవ చేసేందుకు కోసం సంఘంలోని సభ్యులు కమిటీ బాధ్యులు ముందు వరుసలో ఉండి పనిచేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంతిని ఆర్టీసీ డిపో మేనేజర్ గా పనిచేస్తున్న అలువాల రాజశేఖర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ గుర్రం ఆనందం, రిటైర్డ్ ఉపాధ్యాయులు జున్నుతుల జనార్దన్ రెడ్డి, రిటైర్డ్ హెడ్మాస్టర్ జున్నుతుల గోపాల్ రెడ్డి, గండి సాంబయ్య, ఆరుట్ల సంపతాచా ర్యులు, మండ భాస్కర్ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



### జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య

జనగామ ప్రతినిధి జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య):ప్రజావాణి లో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేష్ కుమార్, వీ. సుహాసిని లతో కలిసి ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా 44 ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, పరిష్కరించేందుకు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రామవరం గ్రామం, కొడకండ్ల మండలానికి చెందిన ఇ. అజయ్ కుమార్ కుటుంబానికి చెందిన లేబర్ డిపార్ట్మెంట్ కు సంబందించిన డెత్ ఇన్స్ రెన్సు కొరకు దరఖస్తు చేసుకున్నారు.కొత్తపల్లి గ్రామం, స్టేషన్ ఘన్పూర్ మండలానికి చెందిన కె. రేణుక నిరుపేదను అయినందున అర్హత మేరకు డబుల్ బెడ్ రూమ్ మంజూరుకు దరఖాస్తు చేసియున్నారు. కడవెండి గ్రామం, దేవరుప్పల మండలానికి చెందిన ఆర్. సోమయ్య ధరణి పోర్టల్లో తమ సమస్యను పరిష్కరించాలని ఆర్జీ ద్వారా కోరారు. లింగాల ఘనపూరం గ్రామానికి చెందిన కె. మల్లారెడ్డి సదరన్ సర్టిఫికెట్ , ఫించన్ ఇప్పించటకు వినపత్రం సమర్పించనైనది. గౌడవరం



గ్రామం, నర్మెట మండలానికి చెందిన జె. వెంకటేష్ తమ భూమికి సంబందిన సమస్యను పరిష్కరించాలని దరఖాస్తును సమర్పించినారు.ఈ ప్రజావాణిలో జెడ్పీ సిఈఓ అనిల్ కుమార్, డిఆర్డిఓ మొగులప్ప , సిపిఓ యస్కె. ఇస్మాయిల్, డిఈఓ రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి, డిబ్ల్యూఓ జయంతి, డిఎఓ వినోద్ కుమార్, కలెక్టరేట్ ఎఓ రవిందర్, డిపిఓ రంగాచారి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరలు పాల్గొన్నారు.




### భద్రకాళి టెక్స్ టైల్స్ ఆధ్వర్యంలో

## ప్రసాద వితరణ

కేసముద్రం, జనవరి 22, మేజర్ న్యూస్ (సూర్య): అయోధ్య రామ్ లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా కేసముద్రం స్టేషన్ లోని భద్రకాళి టెక్స్ టైల్స్ యజమాని రాపాక కుమారస్వామి ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు, రాపోలు శ్రీనివాస్, రుద్ర శ్రీకాంత్, గుంటుక రాజేందర్, గుల్లేపెల్లి రాజేష్, సుందరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కాటారం డివిజన్ యాదవ సంఘం హడక్ కమిటీ ఎన్నిక



కాటారం, జనవరి 22, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం కేంద్రంలో కాటారం సబ్ డివిజన్ యాదవ సంఘం హాడక్ కమిటీ యాదవ సంఘం నాయకులు సోమవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా యాదవులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. యాదవ కుల బాధ్యులు ఐక్యంగా ఉండి యాదవ సంఘం లో నాయకత్వం వహిస్తూ యాదవుల అండగా ఉండా లని కోరారు. నూతన నాయకత్వం అందరికీ అండగా ఉంటూ రాజకీయంగా చైతన్యవంతులు కావాలని పేర్కొన్నారు. రాబోయే గ్రామ, మండల స్థాయి ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని కోరారు. హడక్ కమిటీ సభ్యులు గడ్డం కొమరయ్య యాదవ్, ఏ ఐలయ్య యాదవ్, గడ్డం మల్లేష్ యాదవ్, గడ్డం చంద్రయ్య యాదవ్, జి దేవేందర్ యాదవ్, మొగిలి రాజ్ కుమార్ యాదవ్, ఆత్మకూరి కుమార్ యాదవ్, శ్రీశైలం యాదవ్, బాపు యాదవ్ ఉన్నారు.

# ప్రజావాణిలో దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి22,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజావాణిలో దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలనిజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం ఐ.డి ఓ.సి లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సవ్ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా డోర్నకల్ పట్టణా నికి చెందిన మాదా లావణ్య పట్టణ శివారు బంకట్ సింగ్ తండా మరియు టంకుతండా నందు గల వ్యవసాయ భూమికి సీతారామ ప్రాజెక్టు కింద భూమి తీసుకోగా అందుకు గాను నష్ట పరిహారం చెల్లించారని కానీ అట్టి భూమి నివాస గృహాలకు దగ్గరలో ఉన్నందున వ్యవసాయ భూమిని నాలా చేసి ఉన్నానని కావున అట్టి నా నష్ట పోయిన భూమికి గజాల చొప్పున నష్టపరిహారము చెల్లించాలని కోరారు.కేసముద్రం మండలం కోరుకొండపల్లి , మహమూద్ పట్నం గ్రామాలకు చెందిన రైతులు వారసత్వంగా సంక్రమించినటువంటి తమ భూములనుండి నేషనల్ గ్రీన్ ఫీల్ హై వే వెళుతున్నందున అట్టి భూమికి ప్రభుత్వం వారు ఇచ్చే నష్ట పరిహారం తక్కువగా చెల్లిస్తున్నారని తగిన నష్ట పరిహారాన్ని ఇప్పించి భూమి కోల్పోయిన మాకు అంతే భూమిని వేరే చోట ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. తొర్రూరు మండలం హరిపిరాల గ్రామం భీము తండా కు చెందిన జాటోత్ గోపాల్ తన అన్న అతని కొడుకులు కలిసి తన భూమిలోని హద్దు రాళ్లను తీసి ఇబ్బందులకు గురిచేస్తోన్నారని సమస్య పరిష్కరించి తగు న్యాయం చేయాలని కోరారు. ప్రజావాణిలో 82 దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు పరిష్కారానికి ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జడ్పీ సీ ఈఓ రమాదేవి, డి.ఆర్.డి.ఏ పి.డి సన్యాసయ్య, జిల్లా అధికారులు, తహశీల్దార్ లు, మండల అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.




# క్రమశిక్షణతో కూడిన విద్య జీవితాన్ని ముందుకు తీసుకుపోతుంది

## ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవం

దేవరుప్పుల జనవరి 22 (మేజర్ న్యూస్ సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలోని సోమవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు అంబటి అంజయ్య ఆధ్వర్యంలో స్వయం స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పాత్ర నారబోయిన కీర్తన, హెచ్ఎం పాత్ర నడిదె భవ్య, ఉపాధ్యాయుల పాత్రలలో బోనగిరి భవతారిణి, నీరటి యామిని, నర్ర యామిని, కారుపోతుల సుప్రియ, అంబాల శ్రీజ, వేల్పుల ఉజ్వల్, అన్నెబోయిన దినేష్, వంశి చక్కగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని క్రమశిక్షణతో కూడిన విద్య జీవితాన్ని ముందుకు తీసుకుపోతుందని తెలిపారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమారాణి ఉషారాణి స్వప్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యలో ప్రాణప్రతిష్ట వేళ దేవరుప్పులలో మార్మోగిన రామనామం



దేవరుప్పుల జనవరి 22 (మేజర్ న్యూస్ సూర్య): అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట శుభ సందర్భాన్ని పురస్కరించుకొని దేవరుప్పుల మండల వ్యాప్తంగా శోభయాత్రలు ఘనంగా జరిగాయి. సంకీర్తనలు, భజనలు చేసుకుంటూ మండల కేంద్రానికి చెందిన దాతలు బుక్క రాములు, దాట్ల యాకన్న సహకారంతో ప్రధాన వీదులగండా ప్రసాద వితరణ చేసుకుంటూ జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేసుకుంటూ డీజే సౌండ్ భక్తి పాటలతో హనుమంతుడి జెండాలలో జోరుగా ర్యాలి నిర్వహిస్తూ ఒక పండగలా ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి తోటకూరి రేణుక కిష్టయ్య ఉప సర్పంచ్ తోటకూరి దశరథ ఈదునూరి నర్సింహారెడ్డి ఆలకుంట్ల యాదగిరి వనమాల సోమలింగం బెలిదే నర్సయ్య వనమాల సురేష్ వనమాల శ్రీనివాస్ మల్లికార్జున్ జక్కుల గంగరాజు బట్ట అబ్బయ్య గోడిశాల మల్లేష్ సోమనారాయణ బాషిపాక ఎల్లేష్ శ్రీరంగం సందీప్ ఇరుకుల శ్రీనివాస్ వెంకటేశ్వర్లు సమ్మయ్య స్వామి పర్రెపాటి యాకయ్య పాలకుర్తి వెంకన్న కారుపోతుల అనిల్ వెంకటేష్ మనోజ్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్



మరిపెడ, జనవరి 22,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో టీఎస్ పీఆర్టీయూ 2024 సంవత్సర క్యాలెండర్ ,డైరీని ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసన సభ్యులు జాటోత్ రాంచంద్రునాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయు రాజీలేని పోరాటం చేస్తుందని, ఉపాధ్యాయుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారంలో తన వంతు పాత్ర పోషిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షుడు కీసర రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్, సంఘ బాధ్యులు రాంమోహన్, శంకర్, వెంకన్న, ప్రేమ్ సాగర్, సురేష్, బాబురావు, విజయలక్ష్మి, మేరీశీల తదితరులు పాల్గొన్నారు.

# దాడి కేసులో ఏడుగురికి జైలు శిక్ష

మరిపెడ, జనవరి 22,మేజర్ న్యూస్(సూర్య): మహిళపై భౌతికదాడి కేసులో నిందితులైన ఏడుగురికి ఏడాది జైలు శిక్ష, జరిమానా విధిస్తూ తొర్రుర్ జూనియర్ సివిల్ జడ్జి మట్ల సరిత సోమవారం తీర్పునిచ్చారు. కేసు వివరాలు.. 2015వ సంవత్సరంలో చిన్నగూడూరు మండలం జయ్యారం జడ్పీఎస్ఎస్ స్కూల్లో మధ్యాహ్న భోజనం విషయంలో మహిళా సంఘం గ్రూపుల మధ్య గొడవ జరిగింది. ఈ గొడవ అనంతరం జయ్యారం గ్రామానికి చెందిన బోయిన మనెమ్మ 2015లో మరిపెడ పోలీస్ స్టేషన్లో తనపై దాడి చేసిన వారిపై ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి ఎస్ఐ వై. కృష్ణ కుమార్ కేసు నమోదు చేసి కోర్ట్ లో చార్జ్ షీట్ దాఖలు చేశారు. నేడు కేసు విచారణకు రాగా సాక్ష్యాదారాలను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.గణేష్ ఆనంద్ వాదించారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత నేరం రుజువు కావటంతో నాన్నం నర్సమ్మ, అప్పనబొయిాన పాపమ్మ, అప్పనాబోయిన మధనమ్మ, మంకెన సయిదమ్మ, దుండిగల భద్రయ్య, గంగరబోయిన పుల్లమ్మ, అందెం ఉప్పల్ రెడ్డిలకు ఏడాది జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరి కి రూ.1100 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కలిసిన దస్రూ నాయక్



కేసముద్రం, జనవరి 22, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆత్మీయ నేస్తం వేం నరేందర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రభుత్వ వ్యవహారాల సలహాదారులుగా నియమితులైన నేపథ్యంలో మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్ సోమవారం హైదరాబాదులో వేం నరేందర్ రెడ్డి ని కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో పాటు సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి స్వగ్రామమైన మండలంలోని అర్పనపల్లి గ్రామానికి చెందిన ప్రజలు సైతం భారీ సంఖ్యలో హైదరాబాద్ కు తరలివెల్లి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నేడు మంగళవారం చెన్నారావుపేట మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని నర్సంపేట విద్యుత్ డిఈ సదానందం, చెన్నారావుపేట విద్యుత్ ఏఈ జోగానంద్ లు సోమవారం తెలిపారు. నెక్కొండ 132/33 కెవి విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మత్తుల దృష్ట్యా నేడు మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ కు అంతరాయం ఉంటుందన్నారు. చెన్నారావుపేట మండలంలోని గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.

## టియుటిఎఫ్ క్యాలెండర్లను ఆవిష్కరించిన జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): టి యు టి ఎఫ్ క్యాలెండర్ లను జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి సోమవారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో టియుటిఎఫ్ మండల అధ్యక్షులు ఇంద్రా రెడ్డి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానంకు పాదయాత్ర చేస్తూ చెన్నారావుపేటకు విచ్చేసిన ఆమె నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ, సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ జడ్పీటీసీ జున్నుతుల రాంరెడ్డి, కుసుమ నరేందర్, ఎడ్ల మల్లయ్య, కందకట్ల సాంబయ్య, నర్మెట సాంబయ్య, సాదు నర్సింగరావు, పసునూరి యాకుబ్, సారంగం, అశోక్, మూడు రమేష్ , టి యు టి ఎఫ్ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులను పాఠశాలను ఆకస్మిక తనిఖీ



## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

గూడూరు జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య ):ప్రభుత్వ ఆసుపత్రులను పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సోమవారం రోజున మండలంలోని అయోధ్య పురం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కంప్యూటర్లో వ్యాక్సిన్ కొరకు నమోదైన గర్భిణీ స్త్రీల వివరాలను పరిశీలించారు. తీగల వేణి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఆపరేషన్ థియేటర్ ను జనరల్ వార్డును పరిశీలించారు. అనం





తరం తీగలవేణి జడ్పీహెచ్ఎస్ స్కూల్ను సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశం అయ్యారు. సబ్జెక్టుల వారీగా ఫలితాలను సమీక్షిస్తూ గణిత ఉపాధ్యాయులు లేని కారణంగా విద్యార్థులు ఆయా సబ్జెక్టులలో రాణించలేకపోతున్నారని కలెక్టర్ దృష్టికి తేగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం డిజిటల్ క్లాస్ లో సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. గూడూరు మండల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ప్రతి సెక్షన్ సందర్శించి పనితీరును వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట జిల్లా వైద్యశాఖ అధికారి అంబరీశ గూడూరు తాసిల్దార్ అశోక్ కుమార్ ఎంపీడీవో రోజా రాణి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్వేత వైద్య సిబ్బంది వడ్డేబోయిన శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

## యోగానంద శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో

# గ్రామ ప్రజలతో కలిసి ప్రత్యేక పూజలు ఎస్ఐ సతీష్

నర్సింహులపేట జనవరి 22 సూర్యా మేజర్ న్యూస్: శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు ఎస్ఐ సతీష్. సోమవారం శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర,అయోధ్యలో బాల రాముని ప్రాణప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని యోగానంద శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎస్ ఐ గండ్రాతి సతీష్, గ్రామస్థులు, విశ్వహిందూ పరిషత్తు సంఘ సభ్యులు, శ్రీరామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఉర్సు దర్గా ఉత్సవాలకు విస్తృత ఏర్పాటు చేయండి

**రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ**

**హజ్రత్ మాషుక్ రబ్బానీ దర్గాను సందర్శించిన మంత్రి కొండ సురేఖ**

**వచ్చే నెల 2,3,4 తేదీలలో ఉర్సు ఉత్సవాలు**



వరంగల్ జిల్లా ప్రతినిది జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య)హజ్రత్ మాషుక్ రబ్బానీఉర్సు ఉత్సవాలకు విస్తృత ఏర్పాటు చేయాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ అధికారులను ఆదేశించారు.వచ్చేనెల 2,3,4 తేదీల్లో ఉర్సు లోని హజ్రత్ మాషుక్ రబ్బానీ 462 వ దర్గా ఉత్సవాలు జరుగనున్న నేపద్యం లో అట్టి ఉత్సవాలకు తగు ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులకు తగు సూచనలు చేశారు.





సోమవారం ఉర్సు దర్గా ను క్షేత్ర స్థాయి లో సందర్శించిన మంత్రి సమర్థవంతంగా నిర్వహించడానికి అధికారులకు తగు సూచనలు చేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ మసీదు పరిసర ప్రాంతాలు పరిశుభ్రం గా ఉండేలా చూడడం తో పాటు మరుగుదొడ్ల ఏర్పాటు,శానిటేషన్ నిర్వహణ,త్రాగు నీటి ఏర్పాట్లు,వైద్య ఆరోగ్య శాఖ వారు ఉత్సవాలు జరిగే 3 రోజుల పాటు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని,దర్గా ను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరిచాలని, శాంతి భద్రతలను పరిరక్షించడం తో పాటు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి నీ దర్గా కు తీసుకురానున్నట్లు తెలిపిన మంత్రి,అన్ని ఏర్పాట్లు ఫిబ్రవరి 2 లోగా పూర్తి కావాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో డి సి పి బారీ, ఏ సి పి బోనాల కిషన్,దర్గా పీఠాధిపతులు నవీద్ బాబా,ఉబెద్ బాబా,మగ్దూమ్ మోహియోద్దిన్, బల్దియా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ శ్రీపతిబాపుకు జాతీయ అవార్డు

## వివిధ రంగాల్లో సేవకు గాను బహుజన సాహిత్య జాతీయ అవార్డు ప్రదానం




మహాదేవపూర్. జనవరి 22, మేజర్ న్యూస్ సూర్య: వివిధ రంగాల్లో సేవలు అందించినందుకు మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ శ్రీపతిబాపు కు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అవార్డు లభించింది.జనవరి 21 తేదీన హైదరాబాద్ లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా బి ఎస్ ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ జాతీయ సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న ప్రముఖులకు ఈ అవార్డు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.బహుజన సాహిత్య అకాడమీ వారు సర్పంచ్ శ్రీపతిబాపు కృషికి గుర్తింపుగా 2023 సంవత్సరానికి గాను ఉత్తమ సర్పంచ్ జాతీయ అవార్డు అందజేయడం జరిగిందని అన్నారు. గత సంవత్సరం అక్టోబర్ 15న ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా నేషనల్ కాన్ఫరెన్స్ లో ఈ అవార్డు తీసుకోవాల్సి ఉండేదని, అనివార్య కారణాల వల్ల అక్కడికి వెళ్ళలేకపోయామని,గ్రామానికి సేవ చేసినందుకు ఈ అవార్డు రావడం నాకు సంతోషంగా ఉందని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు.పల్లె ప్రగతి మరియు స్వచ్ఛ భారత్ లో మండలం మరియు జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు సాధించామని అన్నారు. పరిశుభ్రమైన గ్రామం కోసం సొంత ఖర్చుతో 13నెలల పాటు చెత్త సేకరణ కు ట్రాక్టర్ ఏర్పాటు చేయడం జరిగిందని,చెట్ల పొదలతో అల్లుకుపోయిన గోదావరి దారులు శుభ్రం చేయడం జరిగిందని,కళాశాల గ్రౌండ్ శుభ్రం పరుచుట ,యువత కు క్రీడలు,ప్రతిభా ప్రోత్సాహకాలు అందజేయడం జరిగిందని అన్నారు.

బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్ల ను సొంత ఖర్చుతో బాగు చేయడం జరిగిందని,కరోనా సమయంలో దాతల సహకారంతో అన్నదానం నిర్వహించామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు యం యం గౌతమ్,రాష్ట్ర కో ఆర్డినేటర్ హెచ్ విష్ణు, మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల విజయ్ కుమార్,సెలక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు తాటికంటి ఐలయ్య,జాతీయ బిసీ సంఘం జిల్లా బాధ్యులు విజ్జగిరి సమ్మయ్య, తదితరులు ఉన్నారు.



## గ్రామ గ్రామాన శ్రీరామచంద్రునికి పూజలు

ఇనుగుర్తి జనవరి22/ మేజర్ న్యూస్ ( సూర్య ): ఇనుగుర్తి మండల కేంద్రం ఇనుగుర్తి తో పాటు, చిన్న నాగారం,చిన్న ముప్పారం తదితర గ్రామాలలో అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట పురస్కరించమని సోమవారం రాములోరి విగ్రహాలకు పూజలు. భజనలు, సంకీర్తనలు చేశారు. భక్తులు పూజా ద్రవ్యాలతోస్వామి వారినిదర్శించుకొని పులకించిపోయారు.చిన్ననాగారంలో భక్తాంజనేయ ఆలయం సన్నిధిలో బొమ్మెర సతీష్,శిరీష దంపతులు,వీరి కుమారుడు కృష్ణ విహారి గౌడ్ సౌజన్యం లో భక్తుల కు పులిహోర వితరణ చేశారు. కాయ కార్యక్రమాలలో సర్పంచులు గాయపు,జయపాల్ రెడ్డి విజయలక్ష్మి దంపతులు, దార్ల రామ్మూర్తి,అర్చకులు కృష్ణమాచార్యులు, రామ భక్తులు ఒద్దిరాజు రామచంద్రరావు, వద్దిరాజు పెద్ద వెంకన్న, పంజాల వాసుదేవ,బైరు శ్రీనివాస్ గౌడ్,సతీష్ చారి, పంజాల దేవరాజు, జొన్నలగడ్డ అశోక్ రెడ్డి బైరు యాదగిరి,గండు రమేష్, పంజాల నాగరాజు గౌడ్, బైరు వినయ్ గౌడ్, కొయ్యడి మల్లయ్య,బైరుమురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బాలికలకు సమాన అవకాశాలు కల్పించాలి

### మిషన్ శక్తి ఇంచార్జీ కో ఆర్డినేటర్ జి.అనూష, బాలల సంరక్షణ అధికారి, రాజ కొమురయ్య




మహాదేవపూర్, జనవరి 22, మేజర్ న్యూస్ సూర్య: బాలికలను అన్ని అరంగాల్లో సమానత్వం కల్పించాలని మిషన్ శక్తి ఇంచార్జి కోఆర్డినేటర్ జి అనూష, బాలల సంరక్షణ అధికారి రాజ కుమురయ్య అన్నారు,ఈ నెల 24 న జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా మహిళ సాధికారిక కేంద్రంవారు సోమవారం నాడు అంబటిపల్లి లోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో మరియు పలిమెల మండలం లోని కేజీబీవీ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మహిళా సాధికారత ఇన్చార్జి కోఆర్డినేటర్ అనూష మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బేటి బచావో బేటి పడావో అనే నినాదంతో జాతీయ బాలిక దినోత్సవం జరుపుకుంటున్నామని బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతపై ప్రజలకు అవగాహనను



పెంపొందించి, బాలికలకు చట్టపరమైన హక్కులను, నాణ్యమైన విద్య, వైద్యం, పోషకాహారాన్ని అందించి వారిని బాల్య వివాహాలు, బలవంతపు వెట్టి చాకిరి వంటి సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడే పటిష్టమైన యంత్రాంగంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. కొందరు తల్లిదండ్రులు ఇప్పటికీ తమ పిల్లలకు బాల్య వివాహాలు జరుపుతున్నారని, అది ఎంత మాత్రం సరియైనది కాదని, చట్ట రీత్యా నేరమని అన్నారు. 18 సంవత్సరాలు నిండకుండా బాలికలకు వివాహం చేయరాదని ఈ సందర్భంగా బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టాలను గూర్చి ఆమె వివరించారు. సమాజంలో బాలికలకు బాలురతో పాటు సమాన అవకాశాలు అందించి వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తేనే సమాజం కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని రాజకుమురయ్య అన్నారు. బాలిక దినోత్సవం సందర్భంగా కస్తూరిబా గాంధీ విద్యాలయాలలో బాలికలకు వివిధ చట్టాలు, బాలల హక్కులు,వ్యక్తిత్వ వికాసం, బాలికలలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడం కోసం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో డిసిపియు కౌన్సిలర్ శైలజ, మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ బి మమత అకౌంటెంట్ సురేష్, జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం వెంకట రాజం కేజీబీవీ ఇన్చార్జి ఎస్ ఓ కనక లక్ష్మి , కేజీబీవీ మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వేణుగోపాల స్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే సందర్శన

### శ్రీరామునికి ప్రత్యేక పూజలు

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి ఘన సన్మానం

ఆత్మకూర్ : జనవరి; 22, (సూర్య న్యూస్): అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవం పురస్కరించుకొని సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరైనారు. శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో అర్చకులు ఆరుట్ల మాధవ మూర్తి ఆచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆత్మకూరు పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అయోధ్య లో కరసేవ కార్యక్రమంలో పాల్గొన్న ఆత్మకూరు పిఎస్ సిఎస్ చైర్మన్ ఏర్కొండ రవీందర్ గౌడ్, వార్డు సభ్యులు బైగాని రాజేందర్, పరికరాల సుగ్రీవులను భజన మండలి ఆలయ ఉత్సవ సమితి నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి రాజు, మాజీ జెడ్పిటిసి టింగిలికారి సత్యనారాయణ, ఆత్మకూరు జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, శివాలయం కమిటీ అధ్యక్షులు వంగాల బుచ్చిరెడ్డి, వంగాల సత్య నారాయణ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మునుకుంట్ల సతీష్ , పాపని రవీందర్ ,మాజీ సర్పంచ్ పలకల మంజుల, కాంగ్రెస్ నాయకులు బయ్యా తిరుపతి, తనుగుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## జై శ్రీరామ్ నామస్మరణతో మార్మోగిన కేసముద్రం మండలం

### సామూహిక హనుమాన్ చాలీసా పఠనం

### పల్లకిలో సీతారామ,లక్ష్మణ ఆంజనేయ ఉత్సవ మూర్తుల ఊరేగింపు





కేసముద్రం, జనవరి 22, మేజర్ న్యూస్ (సూర్య): అయోధ్య రామ జన్మభూమిలో సోమవారం నిర్వహించిన బాల రామ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాలతో పాటు కేసముద్రం స్టేషన్ లో అశేష భక్తుల నడుమ పలు కార్యక్రమాలు నిర్వహించగా మండలం మొత్తం జై శ్రీరామ్ నామస్మరణతో మార్మోగింది. సోమవారం ఉదయం 8:30 లకు స్థానిక భక్తాంజనేయ దేవాలయం (హనుమాన్ టెంపుల్ ) లో సామూహిక హనుమాన్ చాలీసా పఠనం చేశారు.అనంతరం సీతారామ లక్ష్మణ ఆంజనేయ ఉత్సవమూర్తులను పల్లకి లో గ్రామ పురవీధుల్లో భక్తుల కోలాటాలు,భజన లచే స్థానిక హనుమాన్ దేవాలయం నుండి సీతారామ స్వామి మందిరం వరకు అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. శ్రీ సీతారామ స్వామి మందిరంలో రామ భజన, హనుమాన్ చాలీసా పఠనం చేసి, భక్తుల వీక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం తిలకించారు. రామాయణ వేషధారణ లో పాల్గొన్న చిన్నారులకు బహుమతి ప్రధానం చేశారు. దీంతోపాటు సుమారు 2 వేల మంది రామభక్తులకు అన్నప్రసాదం వితరణ నిర్వహించారు.రామ జన్మభూమి తీర్థ క్షేత్ర కేసముద్రం ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రముఖులు, రామభక్తులు పాల్గొన్నారు.

## రామాలయాల వద్ద పోలీసుల భద్రత

గోవిందరావుపేట, జనవరి 22 (మేజర్ న్యూస్ సూర్య): అయోధ్య రామాలయంలో బాలరాముడి ప్రతిష్ట సందర్భంగా మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పసర పోలీసులు అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే మండలంలోని పలు రామాలయాల వద్ద పికటింగులు ఏర్పాటు చేశారు. అయోధ్యలో జరిగినటువంటి శ్రీ రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా గోవిందరవుపేట మండలంలోని వివిధ రామాలయాల వద్ద జరుగు కార్యక్రమాలు సాఫీగా జరుగుటకు గాను పోలీస్ సిబ్బందిచే పికెట్స్ ఏర్పాటు చేయటం తో పాటు పెట్రోలింగ్ నిర్వహించినట్లు పసర ఎస్సై షేక్ మస్తాన్ సోమవారం విలేకరులకు తెలియజేశారు. దీనిద్వారా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా దేవాలయాల వద్ద కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో ఆయా ఆలయ కమిటీలు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ప్రత్యేక పూజలు, ఉత్సవ విగ్రహాల ఊరేగింపులు జరగగా పోలీసుల బందోబస్తు నిర్వహించారు.

